ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 30 ఏప్రిల్, 2026 | పేజీలు : 08

## మరింత వేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు



వివరాలు మెయిన్‌లో...

### నిప్పుల కొలిమిలా నిమ్మల గడ్డ

# అగ్నిగుండంగా మారిన నిర్మల్ జిల్లా



**ప్రజాపక్షం / నిర్మల్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఆకాశం నుంచి నిప్పులు కురుస్తున్నాయా అన్నట్లుగా ఎండలు మండిపోతుండటంతో జన జీవనం ఆస్తవ్యస్తమైంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో ఎండ తీవ్రత అత్యధికంగా ఉండగా, అందులో నిర్మల్ జిల్లా అగ్రస్థానంలో నిలిచింది ఇక్కడి వాతావరణం అక్షరాలా ఒక నిప్పుల కొలిమిని తలపిస్తోంది.

నిర్మల్ లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు గత కొన్నేళ్లలో లేని విధంగా నిర్మల్ జిల్లాలో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకున్నాయి.మధ్యాహ్నం వేళల్లో వేడి గాలులు తోడవడంతో పరిస్థితి మరింత భయానకంగా మారింది. గాలిలో తేమ శాశం తగ్గిపోయి వడగాలట్పులు వీస్తుండటంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

**నిర్మానుష్యంగా మారిన రహదారులు**

ఎండ తీవ్రతకు భయపడి ప్రజలు ఇళ్ళకే పరిమితం కావడంతో జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో కూడా రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రోడ్లపై జన సంచారం పూర్తిగా తగ్గిపోయింది. అత్యవసర పనుల మీద బయటకు వచ్చేవారు కూడా ముఖానికి రుమాలు కట్టుకుని, గొడుగులు పట్టుకుని అతి కష్టం మీద ప్రయాణిస్తున్నారు.

**స్వచ్ఛందంగా వ్యాపారాలు బంద్**

నిర్మల్ జిల్లాలో ఎండల ప్రభావం వ్యాపార రంగంపై తీవ్రంగా పడింది. ఎండలు మండిపోతుండటంతో వినియోగదారులు బయటకు రావడం లేదు. దీంతో చాలా ప్రాంతాల్లో వ్యాపారులు మధ్యాహ్నం వేళల్లో తమ షాపులను మూసివేసి ఇంటి పట్టునే ఉంటున్నారు. శుభకార్యాలకు వెళ్ళవలసిన వారు కూడా ప్రయాణాలను వాయిదా వేసుకుంటున్నారు. ఎండల తీవ్రత పెరగడం వల్ల జిల్లాలో ఒక రకమైన స్తబ్దత నెలకొంది.

**అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక**

వడదెబ్బ కారణంగా ఇప్పటికే జిల్లాలో అనేక మంది అస్వస్థతకు గురయ్యారు. వడదెబ్బ తగిలి ఆస్పత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్య శాఖ ప్రజలను అప్రమ త్తం చేసింది. ముఖ్యంగా వృద్ధులు చిన్న పిల్లలు , గర్భిణీలు ఎండలో బయటకు రావద్దని సూచించింది. ప్రతి ఒక్కరూ తగినంత నీరు తాగాలని, ఒఆర్ఎస్ ద్రావణం, మజ్జిగ, కొబ్బరినీళ్ళు వంటి ద్రవ పదార్థాలను తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఉపాది కూలీలు కూడా ఉదయం వేళల్లోనే పనులు ముగించుకోవాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మొత్తానికి 46 డిగ్రీల ఎండతో నిర్మల్ జిల్లా 'నిర్మానుష్యం' గా మారిపోయింది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పె రిగే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రజలు మరింత ఆందోళనకు గురవుతున్నారు. ప్రకృతి ప్రకోపాని కిజనజీవనంఅతలాకుతలమవుతున్న ఈ తరుణంలో ప్రతి ఒక్కరూ స్వీయ జాగ్రత్తలు పాటించడం అనివార్యంగా మారింది.

# ఆల్ఫోర్స్ విద్యార్థుల హవా







**ప్రజాపక్షం/కరీంనగర్:**తెలంగాణ పదవ తరగతి ఫలితాల్లో కరీంనగర్ ఆల్ఫోర్స్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులకు సంచలన మార్కులు సాధించారు. కరీంనగర్ వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అపటిష్టమైన ప్రణాళికలను రూపొందిస్తూ సంచలనాత్మక విజయాలను నమోదు చేసే విధంగా ప్రోత్సాహం అందిస్తూ వారి కలలను సహకారం చేస్తున్నామని అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం పై చెయి సాధించడమే కాకుండా అద్భుతమైన ఫలితాలను సాధించడం అల్ఫోర్స్ విద్యా విధానానికి ఒక గొప్ప ప్రతిక అని గుర్తు చేశారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవడమే కాకుండా తల్లిదండ్రులు ఆశయాలకు అనుగుణంగా కృషి చేస్తూ తరగతి గదిలో బోధించిన విషయాలు ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ అద్భుతమైన టువంటి ఫలితాలు వైపు పయనించాలని సూచించారు. అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో ఆర్.సాత్విక్ 589 మార్కులతో అగ్రస్థానంలో నిలిచాడని, ఓ.ఆద్య, టి.రాజు, బి.అక్షిత్ రెడ్డి, 588 మార్కులు సాధించారని, 1274 మంది విద్యార్థులకు 1026 విద్యార్థులు 500 మార్కులు పైన సాధించడం చాలా స్ఫూర్తిదాయకమని చెప్పారు. 48 మంది విద్యార్థులు 580 మార్కులు పైగా సాధించారని మరియు 334 మంది విద్యార్థులు 560 మార్కులు పైగా సాధించడం గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు. అద్భుతమైన విజయాల సాధనకు అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. అనునిత్యం వారి పిల్లలకు ప్రోత్సాహం అందిస్తూ లక్ష్యాల వైపు పయనించే విధంగా ప్రోత్సహిస్తున్నటువంటి తల్లిదండ్రులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# మేడేను జయప్రదం చేయండి

### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** మేడే ప్రపంచ కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శుభాష్ నగర్ లో మే 1వ తేదీనఎఐటియుసి భవన్ లో,వేములవాడ లోని గుమ్మి పుల్లయ్య భవన్లో 140వ మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ ఉంటుందని ఎఐటియుసి శ్రేణులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మే డే ను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిరిసిల్లాలో పవర్లూం కార్మికులకు 2023–2024 సంవత్సర కనీస వేతనం ప్రకారం 10 పీకులకు 42 పైసలు ఇవ్వాలని, వై పని కార్మికులకు గతంలో మాదిరిగా 100 మీటర్లు 10 టాకాల బీములు పోసి కూలీ పెంచాలని వీరి కుటుంబాలు గడవడం ఇబ్బందిగా ఉందని, వర్కర్ టూ ఓనర్ పతకం అమలు చేస్తూ, త్రిఫ్ట్ పతకం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నైట్ డ్యూటీ లు రద్దు చేసి, 8 గంటల పని విధానం అమలు చేయాలని, మేడే సందర్భంగా కార్మికులకు పూర్తిగా సెలవు వుండాలని, బీడీ కార్మికులకు నెలలో 24 రోజులు పని కల్పిస్తూ, పెరిగిన విడిఏ ప్రకారం 268.31 రూపాయలు వెయ్యి బీడీలకు ఇవ్వాలని ఈ ఎస్ ఐ హాస్పిటల్ జిల్లాలో నిర్మించాలని కోరారు. దేవస్థాన, మున్సిపల్, గ్రామ పంచాయతీ, అంగన్వాడీ, మిషన్ భగీరద, మిడ్డే మీల్స్, అటెండర్లకు, స్కావెంజర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికులు 55 సంవత్సరాలు నిండిన వారికి 5 వేలు పెన్షన్ ఇవ్వాలని, డెలివరీ, మ్యారేజ్ కు ఒక లక్ష్మ ఇవ్వాలని, హమాలి, సివిల్ సప్లై కార్మిక సమస్యలు పరిష్కరించాలని పని చేసే చోట భద్రతా చర్యలు, ఫస్ట్ ఎయిడ్ ఉండేలా చూడాలని, ఎండాకాలం దృష్ట్యా మంచినీటి సౌకర్యాలు పని ప్రదేశాల్లో కల్పించాలన్నారు. రెండవ ఏఎన్ఎం, ఎన్ హెచ్ఎం వర్కర్ ల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.

# యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/బోధన్:**నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం బెల్లాల్ గ్రామంలో 200కోట్ల అంచనాల వ్యయంతో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి ప్రభుత్వ సలహాదారు స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... తాను ఈ జిల్లాకు కలెక్టర్‌గా వచ్చిన తరువాత పెండింగ్‌లో ఉన్న స్థలం మంజూరైందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులందరికీ ఒకే సముదాయంలో అన్ని ఆధునాతన సౌకర్యాలతో వసతిని కల్పిస్తూ, ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో అందరికీ ఆదర్శంగా నిలిచేలా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రభుత్వం అందుబాటులోకి తెస్తుందని కలెక్టర్ తెలిపారు. కాంట్రాక్టర్లు భవనాన్ని నాణ్యతతో నిర్మించాలని సూచించారు. విద్యార్థులను కలవడానికి వచ్చే తల్లిదండ్రులకు ప్రత్యేక వసతి భవనం నిర్మించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 119నియోజకవర్గాల్లో మొదటి విడతలో గురుకుల పాఠశాల మంజూరు కావడం మన జిల్లాకు రావడం సంతోషమన్నారు.బుధవారం పదో తరగతి పరీక్షలలో 600 మార్కులకు గాను 587మార్కులు సాధించిన విజయసాయిను అభినందించారు. కేజీ నుంచి 12వరకు మంచి అవకాశమని తెలిపారు. ఈ సమావేశంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ హందాన్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేందర్, మున్సిపల్ చైర్మన్, సర్పంచ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పదిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రభంజనం





**ప్రజాపక్షం/గొల్లపల్లి :** బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ,గొల్లపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు .మండల వ్యాప్తంగా 99 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.మండలంలో మొత్తం 391 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 387 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి చెరుకు రాజన్న పేర్కొన్నారు .రంగదాముని పల్లి హై స్కూల్ విద్యార్థిని గుంటుకల రిషిత 576 మార్కులు సాధించి గొల్లపల్లి మండల టాపర్ గా నిలిచింది .ఆదర్శ పాఠశాలకు చెందిన చిర్ర వైష్ణవి 572 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచింది .మొత్తం 24 మంది విద్యార్థులు 550 కు పైగా మార్కులు సాధించగా,145 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి పాఠశాలల ఘనతను చాటారు .ఈ ఏడాది మండలంలోని ఆదర్శ పాఠశాలలో 99 మంది విద్యార్థులకు గా ను 99 మంది పాసై 100శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజ నం సృష్టించారు .కెజిబివి పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించారు.మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో 69 మం దికి 69 మంది పాసై 100శాతం ఉత్తీర్ణత సాధించారు.ఉత్తీర్ణత సాధించిన మండల టాపర్లను విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

## మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థుల విజయకేతనం

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** తెలంగాణ ప్రభుత్వం నేడు విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో స్థానిక మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు అనుపమానమైన మార్కులను సాధించడం జరిగింది. పాఠశాల నుండి మొత్తం 51మంది విద్యార్థులు పరీక్ష రాయగా 51మంది ఉత్తీర్ణత సాధించడం జరిగింది. షాహిద్ 559 మార్కులు, అజయ్ 559 మార్కులు, కౌశిక్ 557 మార్కులు సాధించగా మొత్తం 8 మంది విద్యార్థులు 500 మార్కులకు పైన సాధించడం గమనార్హం.. ప్రభుత్వ గురుకులంలో చదువుకుంటూ ఇంతటి ఉన్నతమైన ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుల్బం శ్రీధర్,అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

## జగిత్యాల రూరల్ మండల టాపర్‌గా కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండల టాపర్ గా రెండవ సారి కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థి మండల మొదటి స్థానం ఆడెపు శృతి 575/600, రెండవ స్థానం 573/600 అప్స ఫాతిమా, పి.అక్షర 572/600, జి.సంజన 570/ 600 అత్యధిక మార్కులను సాధించారని కండ్లపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డి.సరితా దేవి తెలిపారు. కండ్లపల్లి మోడల్ స్కూల్ నుంచి 550 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 18, 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 58 మంది అత్యధిక మార్కులు విద్యార్థులు పొందారని ప్రిన్సిపల్ తెలిపారు. కండ్లపల్లి మోడల్ స్కూల్ పదవ తరగతి ఉత్తీర్ణత శాతం 99% వచ్చిందని మంచి మార్కులు సాధించిన విద్యార్థులను కండ్లపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డి.సరితా దేవి,వైస్ ప్రిన్సిపాల్ నాగేష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## బ్లూబెల్స్ విద్యార్థుల ప్రభంజనం




**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్‌లోని బ్లూబెల్స్ హై స్కూల్ విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాలలో అద్భుత విజయాన్ని సాధించారు. వరుసగా పదవ సంవత్సరంగా 100 శాతం ఉత్తీర్ణత నమోదు చేసి మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సంవత్సరంలో అత్యధికంగా 583 మార్కులతో కె. యజ్ఞశ్రీ ప్రథమ స్థానం సాధించి పాఠశాలకు గర్వకారణమయ్యారు . మొత్తం 54 మంది విద్యార్థుల్లో 48 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం విశేషం. 580 పైగా మార్కులు 4 మంది, 570 పైగా మార్కులు 12 మంది, 550 పైగా మార్కులు 22 మంది, 530 పైగా మార్కులు 34 మంది, 500 పైగా మార్కులు 48 మంది, ఈ అద్భుత ఫలితాల నేపథ్యంలో పాఠశాల ప్రిన్సిపల్ కరస్పాండెంట్ శ్రీమతి జంగ సునీత మనోహర్ రెడ్డి విద్యార్థులను అభినందించి, వారి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు



**ప్రజాపక్షం/ధర్మపురి :** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ధర్మపురి మండలంలో ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటి అత్యధిక మార్కులు సాధించారు.పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థిని ఉమయ్యా తరుణమ్ 600 గాను 583 మార్కులు సాధించి అత్యధిక మార్కులతో మండల టాపర్ గా నిలిచింది.ఇదే పాఠశాలకు చెందిన వి. వైష్ణవి 574,జయినాబ్ 572,టి.అవంతిక 571 మార్కులతో ప్రతిభ కనబరిచారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీరామ్ భట్ల నాగసుధ విద్యార్థులను అభినందించారు. మగ్గిడి ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు జి.చైత్ర 570,పి.కీర్తన 553,బి.సాహితి ప్రియ 553,ఎస్.మాన్సీ 551 మార్కులు సాధించారు.నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మగ్గిడి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ వై.మహేష్ తెలిపారు. ధర్మపురిలోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు కె.హనిష 556,ఎన్. లక్ష్మి 556,బి.సిరివెన్నెల 550 మార్కులతో సత్తా చాటారు.పట్టణంలోని ఉన్నత పాఠశాల విద్యార్థి శ్రీ హర్షవర్ధన్ 558 మార్కులు సాధించాడు.కాగా ధర్మపురి మండలంలో మొత్తం 647 మంది విద్యార్థులు పది పరీక్షలు వ్రాయగా 645 మంది ఉత్తీర్ణత (99.6 శాతం) సాధించినట్లు మండల విద్యాధికారి ఎస్.సీతాలక్ష్మి తెలిపారు.చక్కటి ఫలితాలు సాధించిన విద్యార్థులను ఫలితాల సాధనకు కృషిచేసిన ఉపాధ్యాయులను ఎంఇఒ అభినందించారు.

# మానేరు విద్యార్థుల విజయకేతనం



**ప్రజాపక్షం/కరీంనగర్:** పదవతరగతి వార్షిక ఫలితాల్లో క రీంనగర్లోని మానేరు విద్యాసంస్థల విద్యార్థులు అద్వితీయ మార్కులను కైవసం చేసుకొని విజయకేతనం ఎగురువేసిన ట్లు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తెలిపారు. వి ద్యాసంస్థలకు చెందిన సుస్వరా మౌఖిక, అర్ఫా యుస్రా, సానియా లు 574 మార్కులు సాధించి టాపర్గా నిలిచిచారన్నారు. అజ్మతున్నీస్సా 572, పర్నికా 570 మార్కులు సా ధించగా 65 శాతం మంది విద్యార్థులు 500కు పైగా మా ర్కులను సాధించి రాష్ట్రంలోనే అత్యుత్తమ ఫలితాలను సా ధించి ప్రభంజనం సృష్టించినట్లు తెలిపారు. 100 శాతం ఉత్తీర్ణత శాతంతో పాటు ఫస్ట్ క్లాస్ ఉత్తీర్ణతలో కూడా 100 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించినట్లు తెలిపా రు. అంతేకాకుండా పలువురు విద్యార్థులు పలు సబ్జెక్టుల లో 100 మార్కులను సాధించి సత్తా చాటినట్లు తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను బుదవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మానేరు విద్యా స ంస్థల విద్యార్థులు స్టేట్ లెవల్ మార్కులను కైవసం చేసుకుంటున్నట్లు పేర్కోన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న పలు ఒలంపియాడ్లో మానేరు విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంక్లను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి తో పాటు ప్రిన్సిపల్లు, వైస్ ప్రిన్సిపల్లు, ఇంచార్జిలు, కో ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు అభినందించారు.

# మే 6న మెగా జాబ్ మేళా: కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు మే 6న మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో మెగా జాబ్ మేల నిర్వహణపై జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 6న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామనిపేర్కొన్నారు. (రంగంపల్లి) ఆర్టీవో కార్యాలయం ఎదురుగా ఉన్న వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు, ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.డీఈఈట్, టాస్క్ సమన్వయంతో సుమారు 100 ప్రముఖ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు విద్యాసంస్థలతో సమన్వయం చేసుకుని డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాబ్ మేళా సమాచారం ప్రతి ఒక్కరికీ చేరేలా వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియాను వినియోగించాలని సూచించారు.కాలేజీల పూర్వ విద్యార్థుల వివరాలను సేకరించి, నిరుద్యోగంగా ఉన్న వారికి సమాచారం చేరేలా చూడాలని, టాస్క్ లో నమోదు చేసుకున్న యువతకు కూడా సమాచారం పంపించాలని తెలిపారు.ఈ మెగా జాబ్ మేళాను జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్ సమన్వయం చేస్తున్నారని తెలిపారు. పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ జిల్లా ఉపాధి అధికారితో సమన్వయం చేసుకుని తాగునీరు, ఇతర అవసరమైన సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.మే 6న నిర్వహించనున్న ఈ జాబ్ మేళాను పెద్దపల్లి జిల్లా పరిధిలోని నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు అందరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జడ్పి సిఇఒనరేందర్, డిఆర్డిఓ కాలిందిని, జిల్లా ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్,సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## శ్రీకృష్ణవేణి పాఠశాల విద్యార్థుల 100 శాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన శ్రీ కృష్ణవేణి పాఠశాల విద్యార్థినిలు బుధవారం వెలువడిన 10వ తరగతి ఫలితాలలో 600 మార్కులకు గాను ఎ. అద్విత 594,కె. కీర్తిక 587 ముజామిల్ పాషా 584 పి. నందిని 582 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. 66 మంది విద్యార్థులకు గాను 66 మంది విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు, 53 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజు రెడ్డి మాట్లాడుతూ విజయాన్ని సాధించిన పెట్టిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు 100 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పాఠశాలకు గర్వకారణం అన్నారు. పాఠశాల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. విద్యార్థుల విజయంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులకు అండగా నిలిచిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అనుపురం ప్రభుత్వ పాఠశాలలో 96 శాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/ వేములవాడ:** పదవ తరగతి ఫలితాల్లో అనుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన మొత్తం 23 మంది విద్యార్థులకు గాను 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి, 96 శాతం ఫలితాలతో పాఠశాల ముందంజలో నిలిచింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విట్టల్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల కఠోర శ్రమ వల్లే ఈ ఘనత సాధ్యమైందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, రమేష్, దేవేందర్, మానువాడ శంకర్, కామినీ రవీందర్, కే రజిత, రమేష్, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. పాఠశాల సాధించిన ఈ గొప్ప విజయంపై స్థానిక గ్రామ సర్పంచ్ షేర్ల రాజేశ్వరి మల్లేశం దంపతులు ప్రత్యేకంగా విద్యార్థులను అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాపక్షం /ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలం పదవ తరగతి ఫలితాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని ముస్తాబాద్ మండలం నామపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన బూస ప్రణవి 576 /600 మార్కులు సాధించి ముస్తాబాద్ ప్రభుత్వ పాఠశాల ల మండల టాపర్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు అభినందనలు తెలిపారు. నా సక్సెస్ కి ప్రధాన కారణం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అని ఆ అమ్మాయి వెల్లడించింది. అమ్మాయి తో పాటు నామపూర్ ఆదర్శ పాఠశాల కు చెందిన సాయి త్రిలోక్ 572 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచాడు అవునూర్ జిల్లా పరిషత్ పాఠశాల కు చెందిన జి. స్నేహిత, 571, గురుకుల పాఠశాల కు చెందిన ఎ. వర్షిత్ 571 మార్కులు సాధించి తృతీయ స్థానం లో నిలిచారు. వీరిని ఉపాధ్యాయులు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి మాట్లాడుతూ మండలం లోని 13 ప్రభుత్వ పాఠశాల లలకు గాను 12 పాఠశాల లు 100శాతం ఉత్తీర్ణత సాధించాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ పక్షాన అభినందనలు తెలిపారు.

## నోబెల్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** పెద్దకల్వల లోని ప్రముఖ విద్యాసంస్థ నోబెల్ హై స్కూల్ విద్యార్థులు 2026 సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచి అద్భుత ఫలితాలను సాధించారు.ఈ సంవత్సరం పాఠశాల నుండి పరీక్షలకు హాజరైన మొత్తం 51 మంది విద్యార్థుల్లో 51 మంది ఉత్తీర్ణత సాధించి, 100% ఉత్తీర్ణత శాతం నమోదు చేయడం పాఠశాలకు కారణమని కరస్పాండెంట్ డాక్టర్ మోహన్ రాజ్, ప్రిన్సిపాల్ ప్రణీత తెలిపారు. అదనంగా, విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తెచ్చారు. ఈ విజయోత్సవ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తేజస్విని – 1st ర్యాంక్ 589 మార్కులుశ్రీ వైష్ణవి – 2nd ర్యాంక్ 583 మార్కులు సాధించారని, ఈ సందర్భంగాప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ:మా పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ మరియు నైతిక విలువలను అందించడమే మా ప్రధాన లక్ష్యం. ఉపాధ్యాయుల సమిష్టి కృషి వల్ల ప్రతి విద్యార్థి వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ ఈ విజయాన్ని సాధించారు అని తెలిపారు.

# వంద శాతం ఉత్తీర్ణత సాధించిన టేకుర్తి మోడల్‌స్కూల్

ప్రజాపక్షం/ఇల్లందకుంట:బుధవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాలలో ఇల్లందకుంట మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ డి.అయిలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన కె.వరుణ్ తేజ 524, ఎం.ఫినెహోస్ 513, టి. అశ్రిత 510, టి.శ్రీనిధి 508, ఎం.పావని 500, పి.వర్షిత 500, ఎం.పవన్ కుమార్, 497, పి.బిందుప్రియ 490.టి. సాహిత్య, 484 మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచారు. పరీక్ష రాసిన 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# పారమిత విద్యార్థుల అత్యున్నత ప్రతిభ

ప్రజాపక్షం/కొత్తపల్లి:రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో స్థానిక పారమిత ఉన్నత పాఠశాలలు అత్యున్నత ఫలితాలు సాధించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రతి యొక్క విద్యార్థి ప్రతిభ ముఖ్యమని పారమిత పాఠశాల మరోసారి చాటి చెప్పింది. ఇట్టి ఫలితాలలో రాచమల్ల ఆద్య 583 మార్కులు, రామక కార్తికేయ 583, గట్టు సంప్రీతి 582 మార్కులు సాధించగా 84 మంది విద్యార్థులు 90 శాతం పైగా, 173 మంది విద్యార్థులు 80 శాతం పైగా, 198 మంది 70 శాతం పైగా, 99 శాతం విద్యార్థులు 60 శాతం పైగా సాధించారు. ఈ ఫలితాలలో గణిత, సాంఘిక శాస్త్రం, తెలుగులో 100కు వంద మార్కులు ఆంగ్లం, సామాన్య శాస్త్రంలో 99, హిందీలో 98 మార్కులు సబ్జెక్ట్ వారీగా అత్యధిక మార్కులు విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్‌రావు, రశ్మిత, వినోదరావు, రాకేష్, వియయం ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత , సమన్వయకర్త శ్రీనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు,, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పారడైజ్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి మార్కులు

ప్రజాపక్షం/కొత్తపల్లి:రాష్ట్ర ప్రభుత్వం బుధవారం వెలువడిన పదోతరగతి ఫలితాలలో రేకుర్తిలోని పారడైజ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించినట్లు పాఠశాల చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమా రెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు వి.సాయిప్రేమ్ 591, పిషా తమన్నా 586, వి.అశ్విని 584, బి.సాహితీ 584, బి.సుధీక్ష 579, బి.లక్ష్మి ప్రసన్న 578, ఎన్.స్ఫూర్తి రెడ్డి 574, బి.నక్షత్ర 574, సానియా 573, జిషిత 570, శ్రీదేవి 570 తదితర విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించినట్లు పాఠశాల చైర్మన్ డాక్టర్ ఫాతిమా రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమా రెడ్డి, ప్రిన్సిపల్ టి.వసంత, వైస్ ప్రిన్సిపల్ ఎ.మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

## మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం

ప్రజాపక్షం/జమ్మికుంట:జమ్మికుంట వ్యవసాయ పత్తి మార్కెట్ యార్డులో రైతుల ప్రయోజనాలను కాపాడే దిశగా కీలక అడుగు పడింది. మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో బుధవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు దళారుల చేతిలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇకపై ఆ పరిస్థితి ఉండదు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రైతులకు నేరుగా అందేలా మార్కెట్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం" అని స్పష్టం చేశారు. రైతులు తమ పంటను దళారులకు అమ్మి నష్టపోవడం మానుకుని, నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి అమ్ముకోవాలని చైర్మన్ పిలుపునిచ్చారు. మధ్యవర్తుల మోసాలకు బలి కాకుండా, పారదర్శక వ్యవస్థలో తమ పంటను విక్రయిస్తే రైతులకు సరైన ధర లభిస్తుందని వివరించారు. మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు తక్షణ చెల్లింపులు, సరైన తూకం, పారదర్శక విధానం అమలు చేస్తామని తెలిపారు. రైతుల కష్టానికి తగిన గౌరవం ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇకపై మార్కెట్‌లో ఎలాంటి అక్రమాలు, అవినీతి, దళారుల దౌర్జన్యాలను సహించబోమని హెచ్చరించారు. రైతుల హక్కులను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సదానందం పాష, రాజేశ్వరరావు, కందాల తిరుపతి, హమాలి సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, సెంటర్ ఇన్చార్జి ఎగిత అశోక్, అర్థిదారులు, ఖరీదారులు, గుమస్తాలు, హమాలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలకు నామినేటెడ్ పాలక వర్గం

## నలుగురు అధ్యక్షులు, 8 ఉపాధ్యక్షులు, 44 మంది డైరెక్టర్లు కొత్త పదవుల కోసం ఆశావాహులు చూపు



ప్రజాపక్షం/మానకొండూర్ :ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు నామినేటెడ్ పద్ధతిలో పాలక మండళ్లను నియమించాలని, రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయంతో మండల కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగింది. అధ్యక్ష స్థానాలకై ఆశావాకులు తమ ప్రయత్నాలను ప్రారంభించినట్లు ప్రచారం. ఎన్నికలు అనగానే రాజకీయ పార్టీల ప్రమేయం ఉంటుంది. సహకార సంఘాలు నామినేటెడ్ కావటంతో అధినాయకుల అండదండలు, ప్రజా ప్రతినిధుల మద్దతు కొరకు ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు సమాచారం. మండలంలో 4 సహకార సంఘాలు ఉన్నాయి. మానకొండూర్, గట్టు దుద్దెనపల్లి, దేవంపల్లి, ఊటూరు సహకార సంఘాల పరిధిలో గ్రామ ప్రథమ, ద్వితీయ శ్రేణి నాయకులు పోటీపడే అవకాశం కనిపిస్తోంది. సహకార సంఘాల పాలక మండళ్ళ పదవీ కాలం గత ఏడాది ఫిబ్రవరి తో ముగిసింది. అనంతరం ప్రత్యేక అధికారులు నియామకం జరిగింది. గత కొంత కాలం నుంచి సహకారంలో నామినేటెడ్ జరుగుతాయని ప్రచార నేపథ్యంలో, అప్పటి నుంచే కొందరు నాయకులు ప్రయత్నాలు ప్రారంభించగా, రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ నిర్ణయంతో కొత్త పదవుల కోసం, ఖర్చు లేని విధానం కావడంతో గ్రామ స్థాయిలో నాయకులు ఆశిస్తున్నారు. సహకార సంఘం నామినేటెడ్ వల్ల మండలంలో 4 గురు అధ్యక్షులు, 4 గురు ఉపాధ్యక్షులు, 44 మంది డైరెక్టర్లు ఎంపిక అయ్యే అవకాశం ఉందని వినికిడి, గ్రామ పంచాయితీ ఎన్నికలలో ఓటమి పాలైన వారు కూడా ఆశించే వారిలో ఉన్నట్లు ప్రచారం.నాలుగు సహకార సంఘాల అధ్యక్ష స్థానం కొరకు నాయకులు పోటీపడుతున్నట్లు వినికిడి. సహకార సంఘాల నామినేటెడ్ కావాలంటే సహకార చట్టంలో చేర్పులు, మార్పులు అనంతరం ఉండే అవకాశం ఉంటుందని రాజకీయ వర్గాల ప్రచారం.

# 98.57 శాతం పాస్..రాష్ట్రంలో ఎనిమిదవ స్థానం

ప్రజాపక్షం/కరీంనగర్:పదవ తరగతి ఫలితాలలో కరీంనగర్ జిల్లాలో 98.57 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. రాష్ట్రంలో జిల్లా 8వ స్థానంలో నిలిచింది. పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో మొత్తం 13137 మందికి 12949 మంది ఉత్తీర్ణులై 188 మంది పరీక్షలలో అనుత్తీర్ణులైనట్లు అధికారులు తెలిపారు. ఇందులో 6851 మంది బాలురకు 6734 మంది ఉత్తీర్ణులై 122 మంది అనుత్తీర్ణులైనారు. బాలికలలో 6281 మందికి 6215 మంది ఉత్తీర్ణులై 66 మంది అనుత్తీర్ణులైనారు. వీటిలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి ముందు వరుసలో నిలవగా మోడల్ స్కూళ్లలో 99.78 శాతం ఉత్తీర్ణత సాధించారు. కెజీబీవీల్లో 99.57 శాతం కాగా బీసీ వెల్ఫేర్ స్కూళ్లలో 99.56 శాతం ఉత్తీర్ణత పొందారు.జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లలో చదివిన విద్యార్థులు 99.34 శాతం ఉత్తీర్ణత సాధించారు. మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లలో 99.26 కాగా జడ్పీ స్కూళ్లలో 97.87 శాతం పాసయ్యారు. ఎయిడెడ్ స్కూళ్లలో 97.50 శాతం ప్రభుత్వ స్కూళ్లలో 90.90 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలో గతేడాది ఫలితాల్లో 97.90 శాతం మంది విద్యార్థులు పాస్ కాగా ఈ ఏడాది 98.57 శాతం పాసయ్యారు. గతేడాదితో పోలిస్తే కొంత మెరుగైన ఫలితాలనుసాధించగా... లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఉత్తీర్ణతలో ఐదవ స్థానంలో నిలవడం విశేషం. ఫలితాలపై రీకౌంటింగ్ కు రూ. 500 రీవెరిఫికేషన్ కు రూ. 1000 ప్రతి సబ్జెక్టుకు చలానా చెల్లించి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ప్రతిపాదనలు మే15 లోగా చెల్లించాలని అధికారులు తెలిపారు. అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు అపరాధ రుసుము లేకుండా మే 14 వరకు చెల్లించవచ్చునని, రూ.50 అపరాధ రుసుముతో పరీక్షకు రెండు రోజుల ముందు వరకు చెల్లించవచ్చునని తెలిపారు.

# ఆర్ఒబి పనులు తనిఖీ చేసిన నగర మేయర్

ప్రజాపక్షం/కరీంనగర్:కరీంనగర్ లోని తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ROB) నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. బుధవారం అధికారులతో కలిసి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ను సందర్శించి.. తనిఖీ చేసి పరిశీలించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనుల పురోగతి పై ఆరా తీశారు.. నత్తనడకన పనులు కొనసాగుతుండటంతో అసహనం వ్యక్తం చేస్తూ... ఆశించిన స్థాయిలో పనులు జరగకపోవడంతో అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణ ప్రాంతంలో గుంతల రోడ్డు.. దుమ్ముతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా, అధికారులను ఆదేశించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జ్ భూసేకరణ సంబంధించిన విషయాన్ని అధికారులు మేయర్ దృష్టికి తేవడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సంబంధిత శాఖ చర్యలు చేపట్టేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం పనులు ఆశించిన స్థాయిలో నడవటం లేదని... పురోగతిలో ఎలాంటి మార్పులేదని అసహనం వ్యక్తం చేశారు. అధికారులు, కాంట్రాక్టు ప్రత్యేక చొరవ తీస్కొని యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జ్ నిర్మాణం పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రారంభం చేసిన ఒక సైడు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు కొంత ఇబ్బందులను తొలగించేలా అధికారులు చర్యలు తీస్కోవాలన్నారు. నిర్మాణ ప్రాంతంలో గుంతల రోడ్డు... దుమ్ముతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండి పడ్డారు. "ప్రజలకు ఇబ్బంది కలగకుండా, నిర్ణీత గడువులోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేసి అందుబాటులోకి తీసుకరావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఏడిఈఎన్ భిక్షపతి, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సంతోష్, సాదినేని మునిందర్, నగరపాలక సంస్థ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చిగురుమామిడి మండలంలో అత్యుత్తమ ఫలితాలు

ప్రజాపక్షం/చిగురుమామిడి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో చిగురుమామిడి మండలంలోని 295 విద్యార్థులకు 292 మంది పాస్ అయ్యారు. మండలంలో 99 శాతం పాస్ శాతం కాగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు మండల విద్యాధికారి సిహెచ్ జయప్రద తెలిపారు. మండలంలోని ఇందుర్తి, రేకొండ, చిగురుమామిడి, బొమ్మనపల్లి, నవాబుపేట, ముల్కనూరు. ముదిమాణిక్యం గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. సుందరగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 95 శాతం, రామంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 90 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో 100 శాతం, ముల్కనూర్ తెలంగాణ మోడల్ స్కూల్‌లో 99 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మోడల్ స్కూల్ కు చెందిన అశ్వంత్ రెడ్డి 600 మార్కులకు గాను 562 మార్కులు, ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మెహబి 543 మార్కులు సాధించినట్లు తెలిపారు.

# వేదం విద్యార్థుల ఘన విజయం

ప్రజాపక్షం/కరీంనగర్:కరీంనగర్ లోని వేదం ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. కొత్తపల్లి లాస్య 600లో 588 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మెరుగైన ఫలితాన్ని నమోదు చేసింది.అదే విధంగా 500కు పైగా మార్కులు 8 మంది విద్యార్థులు (ఎం. సాహితి, ఆర్. శ్రీహిత, ఎస్. శరణ్య, జి. జయంత్, కె. సాయి శివాని, ఎన్. రిషిక్ ప్రసాద్, ఎన్.నిక్షిత్ తదితరులు) సాధించగా, 400కు పైగా మార్కులు 14 మంది విద్యార్థులు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రణాళికాబద్ధమైన బోధన, నిరంతర పరీక్షలు, మోటివేషనల్ క్లాసులతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించామని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయం సాధ్యమైందన్నారు.

# ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాపక్షం/చిగురుమామిడి:పదవ తరగతి ఫలితాలలో చిగురుమామిడి మండలంలోనూ ముల్కనూర్ మోడల్ స్కూల్ పదో తరగతి ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులతో విశేష ప్రతిభను కనబరిచారు. పాఠశాలలోని 24 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులను సాధించారు. వారిలో ఎ.అశ్వంత్ రెడ్డి 562, బి.సాత్విక్ రెడ్డి 557, జె.వైష్ణవి 553, శ్రీనిక రెడ్డి 552, ఎన్.అనుశ్రీ 552, డి.వెన్నెల 542, ఈ .స్నేహిత 533, జి.శ్రావ్య 530, బి.అశ్విత 529, సిహెచ్ మేఘన 526, పి.మానస 520, బి.హర్షవర్ధిని 521, జె.అక్షయ 512, కె.సంజన 512, వర్షశ్రీ 511, కె.ప్రణయ్ కుమార్ 510, బి.అక్షిత 507, కె.పావని 503, ఎన్. జాహ్నవా 504, బి.అర్చన 501, పి.అనుశ్రీ 500, వి.విశ్వంత్ 500, పి.నవీన్ కుమార్ 500 మార్కులతో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు.

# విశ్రాంతి భవనం ప్రారంభించిన కరీంనగర్ సిపి గౌస్ ఆలం

ప్రజాపక్షం / హుజురాబాద్ :కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా నిర్మించిన అమరవీరుల స్మారక బ్యారక్ సిబ్బంది విశ్రాంతి భవనాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల రక్షణ కోసం శ్రమించే పోలీస్ సిబ్బందికి మెరుగైన వసతి, మౌలిక సదుపాయాలు కల్పించడం వల్ల వారు మరింత ఉత్సాహంతో విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి వి. మాధవి, స్థానిక ఇన్స్పెక్టర్లు కరుణాకర్, శ్రీనివాస్, రామకృష్ణ, ఎస్సైలు ఆవుల తిరుపతి, స్వాతి, క్రాంతి లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు నూతన గృహ ప్రవేశానికి మున్సిపల్ చైర్మన్

ప్రజాపక్షం/జమ్మికుంట:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్లు జమ్మికుంట పట్టణ పరిధిలోని 16వ వార్డులో పల్లపు ఉమ రమేష్ నూతన గృహ ప్రవేశానికి బుధవారం హాజరై పల్లపు ఉమ రమేష్ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ఈ కార్యక్రమంలో ఏఈ నస్రత్ పాషా, కోలుగురి కుమారస్వామి, జక్కే ప్రేమ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల మెరుపు ఫలితాలు



ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :విద్యాశాఖ బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని మండల విద్యాధికారి బండారి మధు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలంలో మొత్తం ఉత్తీర్ణత శాతం 99.33% నమోదైందని, గోధురు ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రణీత 578 మార్కులతో మొదటి స్థానం, హర్షిని 569 మార్కులతో రెండో స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంఈఓ తో పాటు అధికారులు,పలువురు అభినందించారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ పట్నాలు

ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం రేణుక ఎల్లమ్మ పట్నాల కార్యక్రమాన్ని పుల్ల కులస్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగాబోనాల జాతర మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు బోనాల ఊరేగింపు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు దయాళ చంద్రకళ శంకర్,చెట్టే గంగాధర్,ఏనుగుల లావణ్య రాజు,పిట్ట ధర్మరాజు,కూతురు రాజేష్, కూతురు, శేఖర్,కురుమ సంఘం నాయకులు పుల్ల మల్లయ్య గట్టు రాజు గంగమల్లయ్య చెట్టే భార్గవ్ కోరే గంగాధర్ కురుమ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిజెఎస్ ఆవిర్భావ దినోత్సవం



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద బుధవారం తెలంగాణ జన సమితి పార్టీ 8వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా, జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా,విద్యార్థి,నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న పార్టీ టీజేఎస్ పార్టీ అని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మోహన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజేఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కంతి రమేష్, రాజారెడ్డి, రెబ్బటి మల్లయ్య యాదవ్, కనక మహేష్, బద్దీ రాములు, గుమ్మడి నర్సయ్య, మేడి నాగేష్, కంతి సంజీవ్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

ప్రజాపక్షం/రామగిరి:రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియూసి) ప్రతినిధులతో బుధవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు.ఈ సమావేశంలో సెంటినరీ కాలనీ లోని సూపర్ బజార్ ఏరియాలో ఖాళీగా ఉన్న రూములను కంపెనీలో రిటైర్మెంట్ అయిన వారికి కేటాయించడం, సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లో ఎర్ర మట్టిని పోయడం, ఐరన్ స్టేజ్ నీ సి.ఈ.ఆర్ క్లబ్ ముందుకు మార్చడం, వి.టి.సి లో ఉద్యోగులు కూర్చోడానికి పూర్తి స్థాయిలో ఫర్నీచర్ ఏర్పాటు చేయడం, కాలనీ లోని అంతర్గత రోడ్లు మరమ్మతులు చేయడం, మిగిలిన క్వార్టర్స్ బ్లాక్ లకు కూడా పెయింట్ వేయడం, సెక్యూరిటీ కార్యాలయం, ఓసిపి2 ఎస్&డి, ఎలక్ట్రికల్ సెక్షన్ లో ఆర్.ఓ.ప్లాంట్ ను ఏర్పాటు చేయడం, ప్రమోషన్ విధానం లేటు కాకుండా ఇప్పటి వరకు ఉన్న అన్ని ఖాళీలను భర్తీ చేయడం, స్క్రాప్ యార్డ్ ను ఏర్పాటు చేయడం, ఓ.సి.పి2 డ్రాగ్ లైన్, స్ప్రెడర్స్, క్రషర్ లను పని విధానం లోకి తీసుకోవడం లేదా వాటిని అమ్మడం, వేసవి కాలంలో ఎండ తేవ్రత ఎక్కువ ఉండడంతో భారీ యంత్రాలలో ఎ.సి.లు పనిచేయడం లేదని సదరు కాంట్రాక్టర్ కు తెలియ జేయడం, ఓ సి పి2 క్యాంటీన్, ఆఫీస్ మొదలగు వాటిలో నీటి సమస్య అధికంగా ఉండడం, జి.టి.హాస్టల్ లోని ఐదు రూములను కార్మికులకు ఇవ్వడం, లాంటి పది అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు డి.తిరుపతి రావు, విజయ రాఘవ, బి.క్రాంతి, ఏరియా ఇంజనీర్లు వి.వి.సుధాకర్ రెడ్డి, కె.యాదయ్య, ఎస్వోటుజిఎంలు బండి సత్య నారాయణ,బి.వి.సత్య నారాయణ,ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, జి.శంకర్, సివిల్ డిజియం బి.రాజేంద్ర కుమార్,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఉదయ్ భాస్కర్, చంద్ర శేఖర్, సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దిన్, అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# మండల టాపర్‌గా మోడల్ స్కూల్ విద్యార్థిని ‘మాధురి’



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల టాపర్‌గా దర్యాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థిని ‘మాధురి’బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ముత్తారం మండలంలోని దర్యాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. 2026 వార్షిక పరీక్షల్లో చిక్కుల మాధురి అనే విద్యార్థిని 600 మార్కులకు గాను 539 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.మండల టాపర్ మాధురి (539/600)ద్వితీయ స్థానం సంజన (522/600)తృతీయ స్థానం తేజశ్రీ (517/600)వీరితో పాటు మొత్తం 9 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి పాఠశాల కీర్తిని చాటారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి హరి ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ డా. సంతోష్ కుమార్ కేసరి మాట్లాడుతూ.. విద్యార్థుల కఠోర శ్రమ, ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని కొనియాడారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారికి వెన్నుదన్నుగా నిలిచిన ఉపాధ్యాయ బృందాన్ని ,తల్లిదండ్రులను వారు ప్రత్యేకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



ప్రజాపక్షం/ముత్తారం : ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలోప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, జగిత్యాల వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండ్గలం హరిపురం గ్రామ పంచ్గాయతీలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు సాగు మెళకువలపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త డా. టి. అర్చన మాట్లాడుతూ రైతులు అధికంగా యూరియా వాడకాన్ని తగ్గించి, సాగు ఖర్చులను నియంత్రించుకోవాలని సూచించారు. డా. జె. రాకేష్ మాట్లాడుతూ ఒకే రకమైన పంటలు వేయకుండా పంట మార్పిడి చేయాలని, అంతర పంటలు, ఆరుతడి పంటల సాగుతో అధిక లాభాలు పొందవచ్చని వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి ఇ. హరీష్ మాట్లాడుతూ.. రైతులు విత్తనాలు, రసాయన ఎరువులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలని, వాటిని భద్రపరుచుకోవాలని సూచించారు. ఉద్యాన విస్తరణ అధికారి ఎ. రాజశేఖర్ మాట్లాడుతూ.. పంట నమోదు చేసుకున్న కూరగాయల రైతులకు ప్రభుత్వం తరపున విత్తనాలు, డ్రిప్, స్ప్రింక్లర్లపై సబ్సిడీలు అందుతాయని వివరించారు.ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ ఎం. అజయ్ మాట్లాడుతూ.. రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగు దిశగా అడుగులు వేయాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో సర్వ సర్పంచి మెంగాని సమత తిరుపతి,వ్యవసాయ శాస్త్రవేత్తలు, వివిధ శాఖల అధికారులు,గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం



ప్రజాపక్షం/ముత్తారం : ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ వార్డు సభ్యుడు ఆకోజు అశోక్ చారి, లక్కం ప్రభాకర్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు వీరగోని సంతోష్ గౌడ్ గృహప్రవేశ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,ఆకోజు అశోక్ చారి,లక్కం ప్రభాకర్,మూగ రవీందర్,వీరగోని తిరుపతి గౌడ్,అనిల్, అంబటికుమార్‌యాదవ్‌తోపాటుతదితరులు పాల్గొన్నా రు.

## పదవ తరగతి ఫలితాల్లో ప్రగతి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాపక్షం/రాయికల్ : బుధవారం విడుదలైన పదోతరగతి ఫలితాల్లో రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ చాటుకున్నారు. పాఠశాల విద్యార్థిని చిలుక సహస్ర 575 మార్కులు సాధించి రాయికల్ మండల టాపర్‌గా నిలిచింది.అల్లకొండ సాయిరాం 572 మార్కులు, బిట్ల శ్రావ్య 571 మార్కులు, బందారపు హాశ్విక 570 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మొత్తం 20 మంది విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించగా, 63 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు.ఈ ఏడాది కూడా పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించిందని ప్రిన్సిపాల్ బాలె శేఖర్ తెలిపారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారమే ఈ విజయానికి కారణమని ఆయన పేర్కొన్నారు.విద్యార్థుల ఈ విశిష్ట విజయంపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## నేడే బీర్ పూర్ నరసిహస్వామి జయంతి వేడుకలు



ప్రజాపక్షం/బీర్‌పూర్ : జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేద్రం లో ప్రముఖ పుణ్యక్షేత్రం మైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ శ్రీనివాస్ తెలియజేసినారు తేది:30.04.2026 గురువారం రోజున శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి జయంతి సందర్భంగా ఉదయం 7 గంటలకు స్వామి వారి అభిషేకం,అనంతరం స్వామి దర్శనాలు తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం 0600 గంటలకు శ్రీ స్వామి వారి స్థంభోద్భవ కార్యక్రమం నిర్వహించడం జరుగును. కావున భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు తీసుకొని తరించగలరు.ఇట్లు దేవస్థాన కార్యనిర్వాహనాధికారి ,ఆలయ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ప్రజాపక్షం /మల్లాపూర్ : పాత దామరాజు పల్లి గ్రామ శివారులో ట్రాక్టర్ ఢీకొని మృతి చెందిన యారా గంగారం కుటుంబానికి ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులు అండగా నిలిచారు.ఈ మేరకు బుధవారం గంగారం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్డబ్ల్యూఎస్ శాఖ నుండి 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.పరామర్శించిన వారిలో గ్రామ సర్పంచ్ తూర్పు సమత రాజన్న,ఆర్డబ్ల్యూఎస్ డి ఈ కొప్పెల రాహుల్ రెడ్డి, డిఎం ఎండి ఖాన్, మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, మల్లారెడ్డి,తదితరులు ఉన్నారు,

## మండల విజేతలుగా మొగిలిపేట విద్యార్థులు

ప్రజాపక్షం/మల్లాపూర్ : బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మొగిలిపేట జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో మొదటి మూడు స్థానాలలో ప్రతిభ చాటి విజయ కేతనం ఎగురవేశారు. ర్యాపని అనుష్క 574 మొదటి స్థానం,గడ్డం అనువంశిక 573 రెండవ స్థానం,బొడ్డు రిషిక 572 మార్కులతో మూడో స్థానం సాధించి మండల విజేతలుగా నిలిచారు. 35 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందులో 9 మంది విద్యార్థులు 550 కి పైగా మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొమ్మేడి లక్ష్మన్న తెలిపారు.మండల స్థాయిలో మొదటి మూడు స్థానాలు సాధించి గ్రామానికి పేరు సాధించిన విద్యార్థులను గ్రామ సర్పంచ్ గోల్కొండ కళా రమేష్ ,ఉపసర్పంచ్ దండవేని రాజేందర్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జేల్లా ప్రసాద్, ఎపిపిసికమిటీ అధ్యక్షుడుసుజాతఉపాధ్యాయబృందం హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడి మృతి

ప్రజాపక్షం/మంథని : ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీద నుండి పడి గీతా కార్మికుడు మృతి చెందిన సంఘటన మంథనిలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. మంథని మున్సిపల్ పరిధిలోని గంగపురికి చెందిన జక్కుల దేవయ్య తన వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు పై నుండి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతి చెందిన దేవయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని గీతా కార్మిక సంఘాల సభ్యులు అధికారులను,ప్రభుత్వాన్ని కోరారు.

## మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన :డిఎస్‌పి వాహిదుద్దీన్

**ప్రజాపక్షం / కాగజ్‌నగర్:**ప్రజా పాలన – ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా మహిళలు, చిన్నపిల్లల భద్రతపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్‌పి నీతిక పంత్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ పట్టణంలోని పాలిటెక్నిక్ ఫ్రీ కోచింగ్ సెంటర్‌లో డిఎస్‌పి వాహిదుద్దీన్ ఆధ్వర్యంలో షీ టీమ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా విద్యార్థులకు బిఎన్ఎస్ చట్టాలతో పాటు మహిళల భద్రత, బాలల రక్షణ, లింగ సమానత్వం, సైబర్ నేరాలు, బాల్య వివాహాల నివారణ అంశాలపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం కోసం 100, 112 నంబర్లను సంప్రదించాలని డిఎస్పీ సూచించారు. సైబర్ మోసాలకు గురైతే 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ కోసం 1098 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ టౌన్ ఎస్‌హెచ్‌ఓ కె. ప్రేమ్ కుమార్, ఎస్ఐ కె. రాజు, ఎఎస్ఐ ప్రభాకర్, షీ టీమ్ ఇన్చార్జి డి. సునీత, సిబ్బంది రమాదేవి, సునీత పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల సంఘం మండల కమిటీ ఏకగ్రీవం

**ప్రజాపక్షం / సిర్పూర్ టి:**సిర్పూర్ టీ మండల కేంద్రంలో సర్పంచ్‌ల సంఘం మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా అజ్మేర ఛత్రు నాయక్‌ను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తామని వెల్లడించారు. ఉపాధ్యక్షులుగా ఒడ్డేటి నాగమణి, చాన్కపురీ లావణ్య, ప్రధాన కార్యదర్శులుగా పిప్రె రాందాస్, నర్గేవర్ రాజు, కోశాధికారిగా రాచెర్ల రజినీ, జాయింట్ సెక్రటరీగా కంట్లం సంతోష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా వెడ్మా భీమ్ రావు, మానేపల్లి శ్రీనివాస్, రాష్టేంకి సేవంత బాయి, వాడాయి తానుబాయి, దంద్రే పద్మ, పసుల పార్వతి, లెండుగురే సత్తయ్య, కోర్వేత రాజారాం నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## నీటి గుంటలో పడి బాలుడు మృతి

**ప్రజాపక్షం / పెంచికల్పేట్:**రోడ్డు నిర్మాణం కోసం తవ్విన మొరం గుంటలో పడి 13 ఏళ్ల బాలుడు మృతి చెందిన విషాద ఘటన పెంచికల్పేట్ మండలంలోని చేడ్వాయి గ్రామ శివారులో చోటుచేసుకుంది. కాగజ్ నగర్ మండలం ఆరెగూడ గ్రామానికి చెందిన డోబే మహేష్ ఆదివారం తన తల్లితో కలిసి అమ్మమ్మ గారి ఊరైన చేడ్వాయికి వచ్చాడు. మంగళవారం సాయంత్రం బయటకు వెళ్లిన బాలుడు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించారు. బుధవారం ఉదయం గ్రామ శివారులోని మొరం గుంటలో బాలుడు శవమై తేలడంతో స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిర్పూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాలుడి తల్లి రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాగజ్ నగర్ రూరల్ సిఐ కుమారస్వామి తెలిపారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవం



**ప్రజాపక్షం/జన్నారం:**మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రాంపూర్ గ్రామంలో గంగపుత్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన పాలకవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా కల్లెడ నరసయ్య రెండోసారి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా గుమ్ముల లింగయ్య, కార్యదర్శిగా నాగుల మల్లయ్య బాధ్యతలు చేపట్టారు. డైరెక్టర్లుగా కల్లెడ భూమయ్య, పల్లికొండ నరసయ్య, కల్లెడ వెంకటేశు, నాగుల రాజేష్, కల్లెడ పెద్ద భూమన్న, గుమ్ముల లచ్చన్నలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా సహకార శాఖ జూనియర్ ఇన్స్పెక్టర్, ఎన్నికల అధికారి సిహెచ్ చంద్రకళ వెల్లడించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కల్లెడ నరసయ్య మాట్లాడుతూ చెరువులు, గోదావరి నదిలో చేపల వేట ద్వారా ఉపాధి పొందే సభ్యుల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుల పెద్దలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జైపూర్ ఎస్‌ఐగా భూమేష్ బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం / జైపూర్:**జైపూర్ పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్ స్పెక్టర్‌గా లింగంపల్లి భూమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తానని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వెల్లడించారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణతో పాటు గంజాయి విక్రయాలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, బాలల రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే నిర్భయంగా స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలపై కట్టుదిట్టమైన నిఘా అవసరం

### వ్యవసాయ అధికారి వెంకట్



**ప్రజాపక్షం / కాగజ్‌నగర్:**ఖరీఫ్ సీజన్ ప్రారంభం నేపథ్యంలో నకిలీ విత్తనాల రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి వెంకట్ స్పష్టం చేశారు. బుధవారం కాగజ్‌నగర్ మండలంలోని పలు ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాలను వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమానాస్పదంగా కనిపించే విత్తనాల రవాణా వివరాలను వెంటనే వ్యవసాయ శాఖకు తెలియజేయాలని రవాణా సంస్థల అధికారులకు సూచించారు. సరైన బిల్లులు లేకుండా రవాణా చేసే సరుకులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నకిలీ విత్తనాల నియంత్రణ కోసం కఠిన చర్యలు తీసుకుంటామని, రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని పేర్కొన్నారు. విత్తన రవాణా విషయంలో ట్రాన్స్‌పోర్ట్ అధికారులు అప్రమత్తంగా ఉండి శాఖకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీ కార్యక్రమాల్లో ఏడిఏ మనోహర్, ఏఓ రామకృష్ణ పాల్గొన్నారు.

## ముత్యంపల్లిలో వైభవంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట



**ప్రజాపక్షం / కాసిపేట:**మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం ముత్యంపల్లిలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభమైన ఈ వేడుకలు బుధవారంతో ముగిశాయి. వేద పండితులు శ్రీమంతుల సాయినాథ్ పర్యవేక్షణలో హస్తా నక్షత్ర శుభ ముహూర్తమున విగ్రహ ప్రతిష్ట, యంత్ర స్థాపన, మండపారాధన నిర్వహించి మహా పూర్ణాహుతి గావించారు. సాయంత్రం భక్తులు పెద్ద సంఖ్యలో బోనాలతో తరలివచ్చారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేసి అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కల్యాణం కోసం, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలనే సంకల్పంతో ఈ విగ్రహ ప్రతిష్ట నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆలయ కమిటీ సభ్యులు దుర్గం చిన్నయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారుబిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, ఆలయ కమిటీ అధ్యక్షుడు బోయిని తిరుపతి యాదవ్, మారం లక్ష్మయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు వేల్పుల రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి ఏల్పుల అనిల్ కుమార్ యాదవ్, కోశాధికారి కేశవేని స్వామి యాదవ్, బోయిని హనుమంతు యాదవ్, మారం రాజ్ కుమార్ యాదవ్, మైదం రమేష్, రవుతు సత్తయ్య పాల్గొన్నారు.

## ఎస్ఐ సుబ్బారావుకు మంగి గ్రామంలో ఘన సన్మానం

**ప్రజాపక్షం / తిర్యాని:**తిర్యాని మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ సుబ్బారావును మంగి గ్రామానికి చెందిన నాయకులు బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో మండలంలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేస్తామని వెల్లడించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకోకుండా పోలీసులు నిఘా ఉంచుతారని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ సర్పంచ్ శంకర్, మాజీ ఉప సర్పంచ్ ఆత్రం బుజ్జిరావు, మడావి రాజు, కనక జంగురావు, భూమ్ రావు, కనక రమేష్ పాల్గొన్నారు.

## శీర్షా గ్రామంలో మద్యపాన నిషేధం అమలు

### విక్రయించినా, సేవించినా రూ.10 వేల జరిమానా

**ప్రజాపక్షం / కౌటాల:**మండలంలోని శీర్షా గ్రామంలో మహిళా మండలి ఆధ్వర్యంలో బుధవారం గ్రామసభ నిర్వహించి మద్యపాన నిషేధంపై కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, కుల పెద్దలు మరియు గ్రామ ప్రజలు కలిసి గ్రామంలో మద్యం సేవించడం, విక్రయించడంపై పూర్తిస్థాయిలో నిషేధం విధిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామ శాంతి, కుటుంబ సంక్షేమం మరియు యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. గ్రామంలోని కిరాణా దుకాణాలు, ఇళ్లలో మద్యం అమ్మరాదని, దేవాలయ కార్యక్రమాలు, కుల పండుగలు, కుటుంబ వేడుకల్లో కూడా మద్యం వినియోగించరాదని నిబంధనలు విధించారు. ఎవరైనా ఈ నిబంధనలను అతిక్రమించి మద్యం విక్రయిస్తే రూ.10 వేల జరిమానా విధించనున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం పట్ల గ్రామ ప్రజలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ ంలో మహిళా మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## పదిలో సిద్దార్థ విద్యార్థుల విజయ దుందుభి

**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్లోని సిద్దార్థ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు 10వ తరగతి పరీక్షల ఫలితాలలో విజయదుందుభి మోగించారు. 452 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 100 శాతం ఉత్తీర్ణత సాధించి 592 మార్కులతో కె.విశ్వక్సేన్ జిల్లా టాపర్గా నిలిచి ప్రభంజనం సృష్టించాడు. 570 మార్కులకు పైగా 31 మంది విద్యార్థులు, 560 మార్కులకు పైగా 74 మంది విద్యార్థులు, మరియు 550 పైగా 122 మంది విద్యార్థులు మార్కులు సాధించి సిద్ధార్థ కీర్తి పతాకాన్ని గగన వీధుల్లో మరోసారి ఎగురవేశారు. సిద్ధార్థ 30 సంవత్సరాల ప్రస్థానంలో ప్రతీ నలుగురు విద్యార్థులకు ఒక్క విద్యార్థి చొప్పున 550 పైగా మార్కులు సాధించడం గర్వకారణం. ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో అత్యున్నత స్థాయి అధిరోహించి, కన్న తల్లిదండ్రులకు, విద్యనేర్చిన పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకొనిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, డైరెక్టర్ స్వప్న శ్రీపాల్ రెడ్డి, ఉపాధ్యాయబృందం, మరియు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఎస్ఎస్సి పరీక్ష ఫలితాల్లో కాకతీయ విద్యాసంస్థలదే హవా

**ప్రజాపక్షం/జమ్మికుంట:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్ఎస్సి 2026 ఫలితాలలో కాకతీయ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ అవిర్నేని సుధాకర్ రావు తెలిపారు. చింతల అనిరుధ్ 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించి కరీంనగర్ జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇవే కాకుండ నాగపూరి సిరిచందన 589, హఫ్సా బైనత్ 587, పెద్దోజు శ్రీనిత 585, యంసాని సాత్విక్ 583, సంకీన బింధుహాసిని 582, పల్లె అభినయ 581, పింగిలి వికాస్ వర్ధన్ రెడ్డి 581 మార్కులు సాధించారు. కాకతీయస్కూల్ స్థాపించిన నాటి నుండి రాష్ట్రస్థాయి మార్కులతోపాటు అనేక సార్లు జిల్లాస్థాయి మార్కులు సాధించి గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులను ఉన్నత శిఖరాలవైపు నడిపిస్తున్న ఘనత కాకతీయ విద్యాసంస్థలదే అని ఈ ఫలితాలకు సహకరించిన విద్యార్థులకు వారి తల్లితండ్రులకు మా ఉపాధ్యాయబృందానికి కృతజ్ఞతలు. భవిష్యత్ లో కూడా కాకతీయ విద్యాసంస్థల్లో ఇదే స్ఫూర్తితో మరింత ఉన్నత ఫలితాలు సాధిస్తామని కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ అవిర్నేని సుధాకర్ రావు తెలిపారు.

## పిల్లల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు.



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని , పిల్లల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీనేజ్ ప్రెగ్నెన్సీ, ఎల్లోప్‌మెంట్ కేసెస్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాలల రక్షణ వారాన్ని మే 2 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కౌమార దశలో పిల్లలకు ఏర్పడే మార్పులపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రౌఫ్‌ఖాన్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అనిత, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు హాజరయ్యారు.

## చోరీ

**ప్రజాపక్షం/భీమ్‌గల్:**మండలంలోని పల్లికొండ గ్రామంలో తెడ్డు బాబు ఇంట్లో మంగళవారం తాళం వేసి మేడపై పడుకోగా బుధవారం ఉదయం తెల్లవారు జామున 3.20 గంటలకు కిందికి వచ్చి చూడగా ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో లోపలికి వెళ్లి చూడగా అన్ని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయని తెలిపారు. అలాగే బీరువా పగలగొట్టి లాకర్‌ను తెరిచి ఉందని లాకర్‌లోని బంగారు, వెండి ఆభరణాలు, బంగారు ఉంగరం, పతనం ఉంగారం, చెవి కమ్మలు, మాటీలు, చెవి రింగులు, రెండు గొలుసులు, చెవి పోగులు, వెండి పాదసరాలు 5 తులాల బంగారం చోరీకి గురైనట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి క్లూస్‌టీం సాయంతో పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## జీవితం కారాదు అర్ధాంతరం

**ప్రజాపక్షం/ నేరడిగొండ:** పదవ తరగతి ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు అధైర్యపడవద్దని జిల్లా సామాజిక కార్యకర్తలు కత్తి గంగారాం, బాసెట్టి రాజ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్ష తప్పితే సప్లమెంటరీ రాసుకోవచ్చని, జీవితం పోతే మళ్ళీరాదని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి లోనై తప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా తల్లిదండ్రులు కనిపెట్టుకుని ఉండాలని, వారికి జీవితంపై అవగాహన కల్పించాలని కోరారు. ఫెయిల్ అవ్వడాన్ని నేర్చుకునే ప్రయత్నంగా భావించి ముందుకు సాగాలని, పిల్లల సామర్థ్యాలను అర్థం చేసుకుని వారికి అండగా ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ బ్యాంకు అవార్డు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :**గడిచిన ఆర్థిక సంవత్సరం 2025–26 కు సంబంధించి రాష్ట్రంలోని అన్ని జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల పని తీరును సమీక్షిస్తూ హైదరాబాద్‌లోని టీజీసీఏబి కార్యాలయంలో ఏప్రిల్ 27న నిర్వహించిన రివ్యూ సమావేశంలో జిల్లా సహకార కేంద్ర బాయకు అన్ని విభాగాలలో అత్యుత్తమ పని తీరు కనబర్చి రాష్ట్ర స్థాయి 'ఉత్తమ పనితీరు అవార్డు'ను అందుకుంది. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన అభినందన సభలో బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహణాధికారి నాగభూషణం వందే, ఉన్నతాధికారులు సిబ్బందితో కలిసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు ఉన్నతాధికారులు మాట్లాడుతూ ఈ అవార్డు సంస్థపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. సమిష్టి కృషి, అన్ని స్థాయిల సిబ్బంది సమన్వయంతో ఈ విజయాన్ని సాధించగలిగామన్నారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ఎన్‌పిఎ రుణాల వసూళ్లు అన్ని రంగాలలో వ్యాపార అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే ఆర్థిక సంవత్సరం 2026–27లోనూ ఇదే ఉత్సాహం, కృషి, పోరాట పటిమతో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

# కర్ణమామిడి గ్రామ పంచాయతీని తనిఖీ చేసిన ఎంపిఓ



**ప్రజాపక్షం / హాజీపూర్:**హాజీపూర్ మండల పంచాయతీ అధికారి ఏ. సుమన్ బుధవారం కర్ణమామిడి గ్రామ పంచాయతీని యాప్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా సందర్శించారు. గ్రామంలో అమలవుతున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించిన ఆయన, తడి చెత్త , పొడి చెత్తను వేరుగా సేకరించాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నర్సరీలోని మొక్కలు వంద శాతం జీవించి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, సెగ్రిగేషన్ షెడ్‌లో కంపోస్టు ఎరువు తయారీని వేగవంతం చేయాలని తెలిపారు. స్మశానవాటికను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పల్లె ప్రకృతి వనంలోని మొక్కలను సంరక్షించాలని ఎంపిఓ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించి, పలు గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఈజిఎస్ పనుల వద్ద కూలీలకు టెంట్, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, తాగునీరు అందుబాటులో ఉన్నాయా అని తనిఖీ చేశారు. చివరగా గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు భూమన్న, పంచాయతీ కార్యదర్శి శ్వేత, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ మాయాజాలంపై అవగాహన.. మత్తుకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం / దిలావర్‌పూర్ :**ప్రస్తుత సమాజంలో టెక్నాలజీ పెరుగుతున్న కొద్ది సైబర్ నేరాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయని, విద్యార్థినులు సోషల్ మీడియా వినియోగంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ సిఐ వెంకట రమణ సూచించారు. వెల్ఫేర్ వీక్ కార్యక్రమాలలో భాగంగా బుధవారం దిలావర్‌పూర్ మండలంలోని కేజీబీవి పాఠశాలలో విద్యార్థినులకు సైబర్ భద్రత మరియు మారక ద్రవ్యాల నిరోధంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటరమణ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడకుండా మనల్ని మనం ఎలా రక్షించుకోవాలి, అపరిచిత వ్యక్తులతో సోషల్ మీడియాలో సంభాషించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సోదాహరణంగా వివరించారు. చైల్డ్ ప్రొటెక్షన్ టీం సభ్యులు మురళి మాట్లాడుతూ చిన్న వయసులోనే మత్తు పదార్థాలకు బానిసలైతే కలిగే అనర్థాల గురించి విద్యార్థులను హెచ్చరించారు. మారకద్రవ్యాల వినియోగం వల్ల శారీర ఆరోగ్యమే కాకుండా, సామాజికంగా , ఆర్థికంగా కుటుంబాలు ఎలా చితికిపోతాయో ఆయన స్పష్టంగా తెలియజేశారు. విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లను అలవరచుకోవాలని, చదువుపై దృష్టి సారించి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండటం వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ. అపర్ణ మాట్లాడుతూ విద్యార్థినులు ఇటువంటి అవగాహన సదస్సులను సద్వినియోగం చేసుకొని సురక్షితమైన భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని కోరారు. ఆన్‌లైన్ వేదికలపై వ్యక్తిగత సమాచారాన్ని పంచుకునే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు. సైబర్ క్రైం లేదా బాలల సమస్యలకు సంబంధించి ఏవైనా అత్యవసర పరిస్థితులు, ఎదురైతే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.

# ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలి



**ప్రజాపక్షం / నిర్మల్:** ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణా సహా పలు రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణాను అరికట్టాలన్నారు. ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణా నియంత్రణపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భూభారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని ఆదేశించారు. ఎస్.ఐ.ఆర్.కు సంబంధించి ఓటర్ ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ అక్విజేషన్ నాయక్వాడి జల కుమారి, సిపిఓ జీవరత్నం, ఏడి మైన్స్ హరి ప్రసాద్, ఏడి ల్యాండ్ సర్వేయర్ నరసింహా మూర్తి, తహసీల్దార్‌లు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సిలో విశ్వభారతి ప్రభంజనం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** 202526 విద్యా సంవత్సరానికి గాను బుధవారం విడుదలైన ఎస్ఎస్‌సి పరీక్ష ఫలితాలలో విశ్వభారతి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కరస్పాండెంట్ శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. విశ్వభారతి విద్యార్థులు నూటికి నూరుశాతం ఫలితాలు సాధించి దశాబ్దాల సాంప్రదాయాన్ని విశ్వభారతి పాఠశాల నిలబెట్టుకుందని తెలియజేయుటకు సంతోషిస్తున్నామన్నారు. మా విద్యార్థులు షారియానాజ్ 538 సాధించి ప్రథమ, శ్రీహర్ష 534, సంజన 529 మార్కులు సాధించారన్నారు. 500 లకు పైగా మార్కులు 44 శాతం విద్యార్థులు, 450499 వరకు 39 శాతం, 400 449 మార్కులు 6శాతం, 379399 వరకు 11 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ సందర్భంగా టాపర్లుగా నిలిచిన విద్యార్థులను అభినందిస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## ఉరి వేసుకుని ఒకరి మృతి

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండల పోలీస్‌స్టేషన్ పరిధిలోని పల్లికొండ గ్రామానికి చెందిన శివకుమార్ (25) మంగళవారం రాత్రి ఇంట్లో ఫ్యాన్ రాడ్‌కు టవల్‌తో ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. కాగా శివకుమార్ కడుపునొప్పితో బాధపడుతు మృతి చెందాడని మృతుని తల్లి అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## పదిలో సత్తా చాటిన గురుకులాలు

**ప్రజాపక్షం/ నేరడిగొండ:** ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో మండలంలోని గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం కూడా ఈ సంవత్సరం కూడా సత్తా చాటారని ప్రిన్సిపల్ కృష్ణవేణి, రజిత, సంగీత తెలిపారు. కేజీబీవీ నుండి ఏ అంకిత 542, ఎస్ స్వాతి 541 మార్కులు సాధించగా, బుగ్గారం గురుకులం నుండి జాదవ్ అమిత 572, ఆడే వైష్ణవి, ఆడే సంధ్య 566, మార్కులు సాధించారు. సోషల్ వెల్ఫేర్ గురుకులం నుండి సంకీర్తన 557, సమీక్ష 559 మార్కులు సాధించగా, లక్కంపూర్ ఆశ్రమ విద్యార్థిని పీ శాలిని 568 మార్కులు సాధించి మండల రెండో స్థానాన్ని పొందింది. గుణాత్మకమైన విద్య గురుకులాలలో ఉందని నిరూపించారని మండల నాయకులు, పెద్దలు అభినందించారు.

## అనవసరమైన యాప్స్ వినియోగించి సైబర్ క్రైమ్‌కు గురి కావద్దు

**ప్రజాపక్షం/తలమడుగు:** తలమడుగు మండలం సాయిలింగి కస్తూర్బా గాంధీ విద్యాలయం పాఠశాలలో బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు ఫోన్లు తక్కువగా ఉపయోగించాలని, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ఐసీడీఎస్ సీడీపీఓ సురేఖ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లను అవసరానికి మించి వాడవద్దని, అనవసరమైన యాప్‌లను ఉపయోగిస్తే సైబర్ క్రైమ్ బారిన పడే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ నరసమ్మ, సూపర్ వైజర్ విజయ, చైల్డ్ లైన్ ప్రతినిధి శ్రీకాంత్, కేజీబీవీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలలు



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని మూడు ప్రభుత్వ పాఠశాలలు బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. హాజీపూర్ మండలంలోని రాపల్లి, ముల్కల్ల, సబ్బెపల్లి జడ్పీ పాఠశాలల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా గుడిపేట జ్యోతిబాపులే గురుకుల పాఠశాల, కర్ణమామిడి కస్తూరిబా గాంధి బాలికల విద్యాలయం కూడా వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఇందులో ముల్కల్ల పాఠశాలలో రిషిత 570 మార్కులు, కెజిబివి పాఠశాలలో గ్రేసి 569 మార్కులు, ముల్కల్ల జడ్పీ పాఠశాలలో 562 మార్కుల అత్యధికంగా సాధించారు.

## సామాన్యుడిలా క్యూలో నిలబడి అంబలి సేవించిన మంచిర్యాల జిల్లా అధికారి

ప్రజాపక్షం / నిర్మల్ :విధుల నిమిత్తం నిర్మల్ జిల్లాకు వచ్చిన మంచిర్యాల జిల్లా డి.ఆర్డీ.ఓ. అధికారి ఎస్. కిషన్ తన నిరాడంబరతతో అంద రిని ఆకట్టుకున్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్.అండ్ బి అతిథి గృహం వద్ద పాకాల ఫౌండే షన్ చైర్మెన్ పాకాల రాంచందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అంబలి కేంద్రాన్ని ఆయన బుధవారం సందర్శించారు. అధికారిక వాహ నంలో వెళ్తున్న ఆయన, అంబలి కేంద్రాన్ని చూసి తన వాహనాన్ని ఆపారు. హోదాను పక్క పెట్టి ఒక సాధారణ వ్యక్తిగా క్యూలో నిలబడి అంబలి సేవించారు. ఈ సందర్భంగా కిషన్ గారు మాట్లాడుతూ, గత కొన్నేళ్ళుగా పాకాల అంబలి కేంద్రం గురించి వింటున్నానని, ఇక్క డకు రావాలని అనుకున్నా ఇప్పటివరకు కుదర లేదని తెలిపారు. నేడు నిర్మల్ పర్యటన సంద ర్భంగా ఈ అవకాశం దక్కడం సంతోషంగా ఉందన్నారు. మండుటెండల్లో దాహార్తిని తీర్చేం దుకు రెండు నెలల పాటు నిరంతరాయంగా అంబలి పంపిణీ చేయడం గొప్ప విషయమని ఆయన కొనియాడారు. గత 10 ఏళ్ళుగా నిర్వ రామంగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగి స్తున్న పాకాల రాంచందర్‌ను ఆయన ప్రత్యే కంగా అభినందించారు. ఒక ఉన్నతాధికారి స్వయంగా వచ్చి సామాన్యులతో కలిసి అంబలి సేవించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## దిలావర్‌పూర్ కస్తూర్బా పాఠశాల క్లీన్ స్వీప్

ప్రజాపక్షం / దిలావర్‌పూర్: పదవ తరగతి ఫలితాల్లో దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కె.జి.బి.వి) అదభత ప్రతి కనబరిచి వంద శాతం ఉత్తీర్ణత సాధించింది. ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలకు హాజరైన 51 మంది విద్యార్థి నులందరూ ఉత్తీర్ణులై పాఠశాల పేరును నిలబె ట్టారు. కేవలం ఉత్తీర్ణత మాత్రమే కాకుండా, మార్కుల విషయంలోనూ విద్యార్థినులు సత్తా చాటారు. పాఠశాలలో జి.వైష్ణవి549 మార్కుల తోటాపర్‌గా నిలవగా, బి.గంగోత్రి 542 మార్కులు, బి.గౌతమి 540 మార్కులు, టి.లిఖిత 540 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మొత్తం 51 మంది విద్యా ర్థినులలో ఏకంగా 32 మంది 500 కంటే ఎక్కువ మార్కులు సాధించడం పాఠశాల విద్యా ప్రమాణాలకు అద్దం పడుతోంది. ఈ ఘన విజయం పట్ల పాఠశాల ప్రత్యేక అధికారి, ఎస్.ఓ. ఆపర్ణ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి నుల శ్రమ శిక్షణ, ఉపాధ్యాయుల కృషి వల్లే ఈ వంద శాతం ఫలితం సాధ్యమైందని ఆమె పేర్కొ న్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యా ర్థినులను ఆమె ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ విజయం పట్ల విద్యార్థినుల తల్లిదండ్రులు, స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

## నిర్మల్ వాసవి హైస్కూల్ ప్రభంజనం

### 15 మందికి పైగా 580 పై చిలుకు మార్కులు



ప్రజాపక్షం / నిర్మల్ :నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్యా నగర్‌లో గల వాసవి హైస్కూల్ 10వ తరగతి ఫలితాల్లో అద్భుత విజయాలను నమోదు చేస్తూ విద్యారంగంలో తన ప్రత్యేకతను మరోసారి చాటుకుంది. 2025—26 విద్యా సంవత్సరానికి సంబంధించిన విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో ఈ పాఠశాల విద్యార్థులు మార్కుల సునామీ సృష్టించారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థిని తనయ రెడ్డి 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి టాపర్‌గా నిలవగా, హరిణి 580 మార్కులతో మెరిసింది. ఈ ఫలితాల్లో అత్యంత విశేషమైన అంశం ఏమిటంటే ఒకే పాఠశాల నుండి ఏకంగా 15 మంది విద్యార్థులు 580 కంటే ఎక్కువ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించడం జరిగింది. ఈ ఘన విజయం సాధించిన వారిలో మోక్ష, అనన్య, లక్ష్మీ 586 మార్కు లతో, సంజన రెడ్డి, శ్రీనిత్య 585 మార్కులతో ముందం జలో ఉన్నారు. అలాగే శ్రీ చరిత్ 584 మార్కులు, షాన్వి , మనస్విని, జాహ్నవి తలో 582 మార్కు సాధించగా, హ్యాపి, వర్షిణి 581 మార్కులతో తమ ప్రతిభను చాటారు శ్రీవర్ధిని, నక్షత్ర, సాయి స్ఫూర్తి కూడా 580 మార్కులతో ఉత్తమ శ్రేణిలో నిలిచారు. శ్రీనిక 579 మార్కులు సాధించి తన వంతు ప్రతిభను కనబరిచింది. విద్యార్థుల అద్భుత ప్రతిభపై పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తూ ఇది వాసవి పాఠశాలలో విజయం ఒక అలవాటుగా మారిందని కొనియాడారు. విద్యా ర్థుల కఠోర శ్రమ, ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ , క్రమశిక్షణతో కూడిన బోధన వల్లే ఈ అసాధారణ ఫలి తాలు సాధ్యమయ్యాయని వారు పేర్కొన్నారు. ఇంతటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారికి ప్రోత్సాహాన్ని అందించిన తల్లిదండ్రులను యాజమాన్యం ప్రత్యే కంగా అభినందించింది. జిల్లాలోనే అత్యుత్తమ ఫలి తాలు సాధించిన పాఠశాలగా నిలవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. ప్రస్తుతం పాఠశాలలో కొత్త అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని వారు ఈ సంద ర్భంగా తెలియజేశారు.

## భైంసాలో ప్రజల ఫిర్యాదుల స్వీకరణ




ప్రజాపక్షం / భైంసా : భైంసా ఎస్.పి. కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదు లను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందిం చారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితు లకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీటీం' పాత్ర**


ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహిం చారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకో వడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు.

**పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష**

ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

## శాంతినికేతన్ పాఠశాల ఘన విజయం

### టెన్త్ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత



ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ : నిర్మల్ జిల్లా కేంద్రంలోని బ్రహ్మపురిలో గల శాంతినికేతన్ హైస్కూల్ పదవ తర గతి ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచింది. బుధ వారం వెలువడిన 10వ తరగతి ఫలితాల్లో ఈ పాఠశాల విద్యార్థులు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించి తమ విజయ పరంపరను కొనసాగించారు. వారిలో డి.ఎస్.శ్రీనిధి 568 మార్కులు సాధించి పాఠశాల టాప ర్‌గా నిలవగా, ఎస్.రాజేశ్వరి 564 , కె. వర్ష షరీఫ్ 558, ఏ. శ్రీనిధి 556, పి.శ్రీరాగ్ని 554, జాహ్నవి 553 , టి.సాత్విక 552 మార్కులతోతమ ప్రతిభను చాటారు. పాఠశాల నుండి మొత్తం 53 మంది విద్యార్థులు 500 కంటే ఎక్కువ మార్కులు సాధించడం విశేషం. ఈ ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రు లను పాఠశాల డైరెక్టర్ పద్మనాభగౌడ్, కరస్పాండెంట్ భగవతి, ప్రధానాచార్యులు డి.శ్రీకాంత్ మరియు అకాడ మిక్ ఇంచార్జి శివానంద్ అభినందించారు. ఉపాధ్యాయుల కృషి విద్యార్థుల కష్టానికి ఈ ఫలితాలే నిదర్శనమని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలగా నిలవడం పట్ల యాజ మాన్యం హర్షం వ్యక్తం చేసింది.

## ఓడ్ కులస్తుల ఆలయానికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి

ప్రజాపక్షం / నిర్మల్ టౌన్: తెలంగాణ రాష్ట్ర ఓడ్ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పవార్ కైలాస్ ఆధ్వర్యంలో బుధవారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారిని కలిసి వినతి పత్రం అందజేశారు. 2020లో ప్రభుత్వం గుర్తించిన 17 కులాల్లోని ఓడ్ (బి.సి.ఏ) క్రమ సంఖ్య 64 కులస్తుల కోసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కానతీ మాత ఆలయాన్ని నిర్మించాలని వారు కోరారు. రాష్ట్రంలో తమ కుల దైవానికి ఆలయం లేని దృష్ట్యా నిర్మాణ పనుల నిమిత్తం రూ.50 లక్షల నిధులను కాంట్రి బ్యూషన్ మినహాయింపుతో మంజూరు చేయాలని మంత్రిని వేడుకున్నారు. దీనిపై మంత్రి సాను కూలంగా స్పందించారు. ఈ కార్య క్రమంలో పవార్ కైలాస్, భీమ, రాములు, చీకోటి రాంమోహన్, కొలిప్యాక భీమాచారి, మహేందర్‌గౌడ్, శ్యామల సంతోష్ పాల్గొన్నారు.



## సైబర్ క్రైమ్‌పై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : సైబర్ మోసాలను అరికట్టడానికి సైబర్ క్రైమ్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మంచి ర్యాల జిల్లా సంక్షేమ వాఖ అధికారి రౌఫ్‌ఖాన్ అన్నారు. బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో జిల్లా మహిళా, అన్‌లైన్‌లో సురక్షితంగా ఉండే విధానాలను తెలుసుకుని ఉండాలని తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమా నాస్పద కాల్స్, సందేశాలు, లింక్‌లతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మధుసూధన్, కళాశాల ప్రిన్సిపల్ కె. సుజాత, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్ , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై నిఘా కొనసాగించాలి

ప్రజాపక్షం/ ఆదిలాబాద్ అర్బన్:రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాల యంలో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లా డుతూ, రాత్రి గస్తీని బలోపేతం చేసి అసాంఘిక కార్యకలాపాలు, ఆర్థిక నేరాలను అడ్డుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు, గడ్డి మందుల విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వేసవి దృష్ట్యా ఊతకు వెళ్లే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నేరస్తుల వేలిముద్రల సేకరణ, సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగా హన కల్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు పి. మౌనిక, బి. సురేందర్ రావు, ఏఎస్పీ రుత్వీక్ సాయి కొట్టే, డీఎ స్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## అనవసరమైన యాప్స్ వినియోగించి సైబర్ క్రైమ్‌కు గురి కావద్దు

ప్రజాపక్షం/ తలమడుగు:తలమడుగు మండలం సాయలింగి కస్తూర్బా గాంధీ విద్యాలయం పాఠశాలలో బుధవారం ప్రజాపా లన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు ఫోన్లు తక్కువగా ఉపయోగించాలని, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారిం చాలని సూచించారు. ఐసీడీఎస్ సీడీపీఓ సురేఖ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లను అవసరానికి మించి వాడవద్దని, అనవసరమైన యాప్‌లను ఉపయోగిస్తే సైబర్ క్రైమ్ బారిన పడే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ నర సమ్మ, సూపర్ వైజర్ విజయ, చైల్డ్ లైన్ ప్రతినిధి శ్రీకాంత్, కేజీబీవీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద ఇంటి ఆడపడుచు వివాహానికి ఒకెఆర్ ఫౌండేషన్ చేయూత

ప్రజాపక్షం / ఖానాపూర్: ఖానాపూర్ పట్టణంలోని పద్మావతి నగర్ కాలనీకి చెందిన తోట భీమక్క కీ॥శే॥ రాజారెడ్డి కూతురు లావణ్య వివాహానికి కేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ఓడ్డపల్లి కృష్ణంరా జుని సంప్రదించగా తండ్రి లేకుండా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి ఓకేఆర్ ఫౌండేషన్ రూ.5000 ఆర్థిక సహాయం అందించింది. ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుంబాలకు ఇలాంటి సహాయాలు ఎంతో ఉప శమనం కలిగిస్తాయని చెప్పారు. పెళ్లి కుటుంబ సభ్యులు ఓకేఆర్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓకేఆర్ ఫౌండేషన్ మిత్రులు , బందుమిత్రులు, కాలనీవాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పదిలో మెరిసిన రైతుబిడ్డ

ప్రజాపక్షం/ మావల: బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఆదిలాబాద్ మండలంలోని అనుకుంట గ్రామానికి చెందిన రైతు రావుల స్వప్న, దేవిదాస్ కూతురు రావుల స్ఫూర్తి ప్రతిభ చాటారు. బంగారుగూడలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో చదువుకున్న స్ఫూర్తి 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థినిని అభినందించారు. స్ఫూర్తి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# పదిలో బాలికలదే హవా :290 మంది బాలికలు ,252 మంది బాలురు పాస్

**ప్రజాపక్షం/ఎడపల్లి:**నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో బాలికల హవా కొనసాగింది. ఎడపల్లి మండలంలో నాలుగు స్కూళ్లలో తప్ప మిగతా అన్నీ పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాల్లో బాలికలదే హవా కనబడింది. బుధవారం వెలువడిన పది పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాటశాలల్లో 85.04శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇన్‌ఛార్జి మండల విద్యాశాఖ అధికారి శివలింగ్ గాలప్ప తెలిపారు. గత ఏడు పరీక్ష ఫలితాల లాగే ఈ ఏడు బాలికలే ముందంజలో ఉండి మండల టాపర్లుగా నిలిచారు. ఎడపల్లి శివారులో గల తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలకు చెందిన రిషిక 561మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలవగా, అదే పాఠశాలకు చెందిన భవ్య 559మార్కులు సాధించి మండలంలో ద్వితీయ స్థానంలో నిలవగా, 555మార్కులతో గగణ మూడవ, 552మార్కులతో చందన నాల్గవ స్థానంలో, 550మార్కులతో జాన్కంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రెంశా తహరీన్ ఐదవ స్థానాల్లో, 528మార్కులతో జడ్పీహెచ్ఎస్ జాన్కంపేట్‌కు చెందిన అల్పీనా మహావీష్, జడ్పీహెచ్ఎస్ ఎడపల్లి తెలుగు మీడియం విద్యార్థినీ కంటడి శ్రీనిధిలు మండలంలో ఆరవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా




ఎంఈఓ శివలింగ్ గాలప్ప మాట్లాడారు. మండలంలో మొత్తం 488మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 415మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు. మండలంలో 13పాఠశాలలకు గాను మూడు పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయని, తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల, కేజీబీవీ, మహాత్మ జ్యోతిభా పూలే బాలుర గురుకులంలో వందశాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఎడపల్లి తెలుగు మీడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 108 మంది విద్యార్థులకు గాను 104 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 96శాతం ఉత్తీర్ణత సాధించిందని, పోచారంలో ఐదుగురికి నలుగురు ఉత్తీర్ణత సాధించి 80శాతం ఉత్తీర్ణత సాధించారు. జాన్కంపేట్‌లో 40మంది విద్యార్థులకు 34మంది విద్యార్థులు పాసై 85శాతం ఉత్తీర్ణత సాధించారని, కుర్నాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 18మందికి 8మంది పాసై 44శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జైతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 27మంది విద్యార్థులకు గాను 13మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 67.50శాతం ఉత్తీర్ణత సాధించిందని, నెహ్రూ నగర్ ఉర్దూ మీడియంలో 39మంది విద్యార్థులకు గాను 12మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 31శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మంగళ్ పహాడ్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 93శాతం ఉత్తీర్ణత సాధించగా, రాణాకలాన్‌లో 55శాతం, మిగతా పాఠశాలలో 90శాతం కు పైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల శ్రమ, విద్యార్థుల కృషి వల్లే మంచి ఫలితాలు సాధించగలిగామన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల...

ఎడపల్లి మండల కేంద్రం శివారులోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినీలు ఉత్తమ ఫలితాలు సాధించారు. 77మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 77మంది పాసయ్యారని వంద శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ గంగా శంకర్ తెలిపారు. 561మార్కులతో రిషిక మండలంలో మొదటి స్థానంలో నిలవగా, 559మార్కులతో భవ్య రెండవ ర్యాంకు, 555మార్కులతో గగణ మూడవ ర్యాంకు, 552మార్కులతో చందన నాల్గవ ర్యాంకు సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## పదిలో మోర్తాడ్ మండలంలో 95.79శాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలో 404 విద్యార్థులకు గాను 387మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖ అధికారి డి.సమ్మిరెడ్డి తెలిపారు. మొత్తం మండల ఉత్తీర్ణత శాతం 95.79గా రావడం జరిగింది. ప్రభుత్వ పాఠశాల విభాగంలో ఎంజెపిటి మోర్తాడ్ పాఠశాలకు చెందిన జి. గౌతమ్ 568మార్కులు రావడం జరిగింది. ఈ విద్యార్థులందరినీ మండల విద్యాధికారి సమ్మిరెడ్డి అభినందించారు.

## అనుపురం ప్రభుత్వ పాఠశాలలో 96 శాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/ వేములవాడ:** పదవ తరగతి ఫలితాల్లో అనుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన మొత్తం 23 మంది విద్యార్థులకు గాను 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి, 96 శాతం ఫలితాలతో కే రజిత, రమేష్, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. పాఠశాల సాధించిన ఈ గొప్ప విజయంపై స్థానిక గ్రామ సర్పంచ్ షేర్ల రాజేశ్వరి మల్లేశం దంపతులు ప్రత్యేకంగా విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటుకు దీటుగా రాణించడం గర్వకారణమని, ఇదే స్ఫూర్తితో పైచదువుల్లో కూడా రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## వాహనాలకు బహిరంగ వేలం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మండలంలోని ఎల్లారెడ్డిపేట పరిధిలోని జిల్లా ప్రొహిబిషన్ అధికారి శ్రీనివాస్ అద్యర్యంలో పదకొండు వాహనాలకు బహిరంగ వేలం వేయగా కొనుకోలు చేశారు.ప్రభుత్వ విలువ ప్రకారం 96,500గాను వేలంలో లక్ష 42,500 కు అదనంగా 25 వేల ఆరువందల యాభై జిఎస్టీ తో పాటుగా కొనుగోలు జరిగిందని అన్నారు.నగదు మొత్తం ప్రభుత్వ ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు.ఓ ఆటో,టీవిఎస్ ఎక్సెల్ ,ఎలక్ట్రిక్ స్కూటి,రెండు స్ప్లెండర్ వాహనాలు మిగిలినట్లుగా ఎం,శ్రీనివాస్ మీడియా ప్రకటలో పేర్కొన్నారు.

## అంబంలో వైభవంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

**ప్రజాపక్షం/ఎడపల్లి:**నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని అంబం గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు స్తానిక గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కొనసాగాయి. ఆలయంలో గత రెండు రోజులుగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు, యజ్ఞ హోమా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య గంగాదేవి విగ్రహ ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లింగేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు పిట్ల కృష్ణ మహారాజ్, అష్టి బింద్రే మహారాజ్, శ్యాం సుందర్ మహారాజ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గంగమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ.. బుధవారం గ్రామ ప్రజలకు ఎంతో శుభదినం అని, గ్రామంలో గంగమ్మ తల్లి విగ్రహం ప్రతిష్టించడం జరిగిందన్నారు. ప్రజలకు గంగమ్మ తల్లి దీవెనలు ఉండాలని కోరారు.



గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా ఆలయంలో పలు పూజాది కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రంమంలో గంగపుత్ర సంఘం సభ్యులు మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మేడే ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం /ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండల పోతుగల్ గ్రామంలో140వ మేడే ఉత్సవాల పోస్టర్ ను బుధవారం ఆవిష్కరించరు.ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని హక్కు కోసం పోరాడాలని సమాన వేతనం కోసం పోరాటం చేయాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,పరిశ్రమల ప్రైవేటుకరణలు ఆపాలని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలి,ఎనిమిది గంటల పని విధానాన్ని కాపాడుకోవడమే ఈ మీడియా లక్ష్యం కావాలి,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగిస్తూ యజమానులకు లాభం చేకూర్చేలా నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చింది, దీనివల్ల ఎనిమిది గంటల పని సమయం 12 గంటలకు మారుతుంది,ఇది కార్మిక వర్గానికి గొడ్డలి పెట్టు. పాత కార్మిక చట్టాల ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ, ఈ ఏడాది మేడేను జరుపుకోవాలని చికాకు అమరవీరుల త్యాగాల ఫలితంగా వచ్చిన హక్కులను కాపాడుకోవడానికి, కార్మికులంతా సంఘటితం కావాలి. పెట్టుబడిదారీ విధానం మరియు సామ్రాజ్యవాదులు కలిసి కార్మిక వర్గంపై చేస్తున్న దాడిని ఎదుర్కోవడానికి, అన్ని రంగాల కార్మికులు ఏకమవ్వాలి ఈ నేపథ్యంలో ఒకటవ తేదీన ఉదయం 10 గంటలకు పోతుగల్ గ్రామ,కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో మేడే బహిరంగ సభ నిర్వహిస్తున్న. ఈ బహిరంగ సభ కార్మిక వర్గం అన్ని సెక్షన్లకు సంబంధించి ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాల్సిందిగా, ప్రజానీకానికి కోరారు. ఈ కార్యక్రమంలో అలవేణి బుదన్న, రామచంద్రం, బాలయ్య,శంకర్, నందు, రవి, కిషోర్, రాములు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## అన్నపూర్ణ రిజర్వాయర్ సందర్శన

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ శివారులోని అన్నపూర్ణ రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే బుధవారం సందర్శించారు. రిజర్వాయర్ సామర్థ్యం, నీటి నిల్వ, తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.అంతకముందు అనంతగిరి పోచమ్మ దేవాలయాన్ని కలెక్టర్, ఎస్పీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ చరిత్ర, ప్రాముఖ్యత, వివరాలను ఆలయ అధికారులను జిల్లా కలెక్టర్, ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని, పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టేలా పర్యవేక్షణ చేయాలని పంచాయతీ కార్యదర్శికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.



## మోర్తాడ్‌లో నేడే హిందూ సమ్మేళనం

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గురువారం హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మోర్తాడ్ ఉప మండల హిందూ సమ్మేళన సమితి వారు ఒక ప్రకటనలో తెలిపారు. మన దేశాన్ని విశ్వ గురువుగా నిర్మాణం చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది. ఆ మహానుభావుల త్యాగాలు వృధా కాకుండా మన ధర్మాన్ని సంరక్షించుకోవాల్సిన లక్ష్యంతో నేడు మోర్తాడ్ మండల కేంద్రంలోని వీక్లీ మార్కెట్ మండపం, దగ్గర సాయంత్రం ఐదు గంటలకు హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి సభ్యులు కోరారు.

## పదిలో బాలికలదే హవా..

### ఎల్లారెడ్డిపేట పదిలో ప్రభంజనం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**పదిఫలితాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేటలో అత్యధిక ఉత్తీర్ణత శాతం పెంచి ఘనత సాధించింది.ప్రైవేటు పాఠశాలకు దీటుగా ఫలితాలు సాధించడంలో మరింత గౌరవాన్ని పెంచిందని మండల విద్యాధికారి కృష్ణహరి,ఎల్లారెడ్డిపేట ప్రధానోపాద్యాయులు తిరుమల మనోహరచారి అన్నారు.మంచి ఫలితాలు సాధించడం పట్ల,నాణ్యమైన భోదన వలనే సాధ్యపడిందని కొనియాడారు..కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని పేర్కొన్నారు.మొత్తంగా ఆరువందల మార్కులకు గాను,560నుండి 500 లోపు ఏప్లస్ గ్రేడ్ మార్కులు సాధించడంతో హర్షించారు.విద్యార్థుల తల్లితండ్రులు అనందం వ్యక్తం చేశారు.

## పదిలో రాజన్న సిరిసిల్ల జిల్లా 15వ స్థానం

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో 7310 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా 7145 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 97.74 శాతం బాలురు,96.77, బాలికలు ఉత్తీర్ణత శాతం, రాష్ట్రస్థాయిలో మన జిల్లా 98.65. శాతం ఉత్తీర్ణత సాధించి, రాష్ట్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా 15వ స్థానంలో నిలిచిందని జిల్లా విద్యాధికారి డా బి. జగన్ మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన సర్పంచ్..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి బస్టాండ్ ఏరియాలో పంతులూరి వాణిశ్రీవెంకట్ వారి శ్రీ మన్యూ ఫ్యాషన్ మెన్స్ అండ్ కిడ్స్ వేర్ షాపింగ్ మాల్‌ను సర్పంచ్ కొండరమేష్,అంజనేయులు పాల్గొని ప్రారంభించామని యాజమాన్యం పేర్కొన్నారు.